LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం...

సెప్టెంబర్ 2019

## 'బైక్-అంబులెన్స్-దాదా'కు చికిత్స





'బైక్-అంబులెన్స్-దాదా'గా సుపరిచితమైన, పద్మశ్రీ పురస్కార గ్రహీత శ్రీ కరీముల్ హక్ పశ్చిమ బెంగాల్‌లో తన గ్రామమయిన దలబరి మరియు చుట్టుపక్కల అనేక వేలమందిని అవసరమైన వైద్య సంరక్షణ అందించడానికి తన మోటర్‌సైకిల్‌మీద ఆసుపత్రికి తీసుకువెళ్ళి వారికి సహాయపడేవారు. ప్రస్తుతం ఆయన ఒక కంటివ్యాధితో బాధపడుతున్నారు. చికిత్సకయ్యే ఖర్చును భరించలేక ఆయన ఎల్విపిఇఐలో మన సేవలను కోరినప్పుడు, మేము మా సేవలనందించడానికి ఎంతో సంతోషించాము. "ఆయనకు ఇడియోపాథిక్ కొరొయిడల్ నియోవాస్క్యులర్ మెంబ్రేన్ ఉన్నది. ఇది రెటీనాలో ఒక రకమైన రక్తనాళాల అసాధారణ వ్యాప్తి. ఇది ఆయన కంటి రెటీనాలో రక్తస్రావం మరియు తీవ్రమైన వాపుకు దారితీస్తుంది. సముచితమైన ఇంజక్షన్లు ఇవ్వబడ్డాయి. తరువాతి ఫాలో-అప్ మీద ఆధారపడి వీటిని నెలవారీగా తిరిగి ఇవ్వవలసి రావచ్చు. ఆయన దృష్టి గణనీయంగా మెరుగుపడుతుందని మేము ఆశిస్తున్నాము," అన్నారు ఎల్విపిఇఐలో ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టర్ డా వివేక్ దవే. "మీరు ఎవరికైనా సహాయం చేయడానికి కేవలం డబ్బే అవసరం లేదు; అది మీరు ఇంకా ఎన్నో విధాలుగా చేయవచ్చు. చికిత్స క్లిష్టతతో సంబంధం లేకుండా, ఎల్విపిఇఐ అవసరమున్నవారికి తన సేవలలో 50% పైగా ఉచితంగా అందిస్తున్నదని తెలుసుకుని నేను ఎంతో ఆనందపడుతున్నాను" అని శ్రీ హక్ చెప్పడం మాకు సంతోషాన్ని కలిగించింది.



శ్రీను 10 నెలల వయస్సులోపే ఒక ప్రమాదంలో తన కుడికంటిని పోగొట్టుకున్నారు. చాలామంది తరచుగా అతని కంటి వైకల్యాన్ని తేరిపార చూసేవారు. ఇది అతని ఆత్మవిశ్వాసానికి ఒక పెద్ద నిరోధకమని చెప్పనక్కరలేదు. తన కుటుంబ డాక్టర్ సలహాపై అతను విశాఖపట్టణంలోని ఎల్విపిఇఐ సందర్శించినప్పుడు డా ఆకృతి దేశాయ్ చికిత్స చేసారు. ఆప్టోమెట్రిస్ట్ వరుణ్‌కుమార్ అతనికి కావలసినవిధంగా నిర్దుష్టమైన ప్రోస్తటిక్ (కృత్రిమ) కన్ను తయారుచేసి ఇచ్చారు. "నా కుడికన్ను ఇప్పుడు సరిగ్గా నా ఎడమకన్నులాగానే ఉన్నది. చూసేవారు తేడాను గుర్తించలేరు. నాకు అందిన చికిత్సపట్ల నేను ఎంతో సంతోషంగా ఉన్నాను," అన్నారు ఎంతో ఆనందంగా శ్రీను.

**మాకు మద్దతునివ్వండి**




మీ విరాళం ప్రతి 100లో 95 పేదలకు సేవలనందించడానికి నేరుగా ఉపయోగించబడుతుంది.